
# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 06-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:206 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## హమాస్‌కు నెతన్యాహు వార్నింగ్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికకు హమాస్ పాక్షికంగా అంగీకరించిన మరుసటి రోజే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. హమాస్‌ను నిరాయుధీకరణ చేసే విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ఈ లక్ష్యాన్ని మంచి మాటలతో అయినా లేదా సైనిక చర్యతో అయినా సాధించి తీరతామని ఆదివారం స్పష్టం చేశారు.

## బస్సు చార్జీల పెంపు

# దారుణం

### ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం

- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్
- సిటీ బస్సు చార్జీల పెంపుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- ఒక్కసారే రూ.10 పెంచడం దుర్మార్గమైన నిర్ణయమన్న కేటీఆర్
- హైదరాబాద్ ప్రజలపై సీఎం కక్షగట్టారని విమర్శ
- ప్రభుత్వ నిర్ణయంతో పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,అక్టోబర్5, (నిజం చెప్తుతాం)**

జంట నగరాల్లో సిటీ బస్సు చార్జీలను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక్కేసారి కనీస చార్జీని ఏకంగా 10 రూపాయలు పెంచడం దుర్మార్గమని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్ణయంతో పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పటికే నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో బస్సు చార్జీలు పెంచడం వల్ల ప్రతి ప్రయాణికుడిపై నెలకు అదనంగా 500 రూపాయల భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కనీస చార్జీపై ఏకంగా 50 శాతం పెంచడం దారుణమని కేటీఆర్ అన్నారు. విద్యార్థుల బస్ పాస్ చార్జీలు, టీ-24 టికెట్ ధరలు పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రజలపైనా భారం మోపుతోందని మండిపడ్డారు.




రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే

# ఉపేక్షించం

- రాబోయే వారంలోపే సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తామన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సీసీఐ ప్రతినిధులు, మిల్లర్లతో ఈ నెల 6న మరోసారి సమావేశమవుతామని వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్5,(నిజం చెప్తుతాం)**

తెలంగాణ పత్తి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాబోయే వారంలోనే సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా పత్తి కొనుగోళ్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.తన నివాసంలో పత్తి కొనుగోళ్ల అంశంపై నిన్న సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి, ప్రస్తుతం కొనుగోలు ప్రక్రియ ఆలస్యం కావడంపై కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ నెల 6వ తేదీన సీసీఐ సీఎండీ, కాటన్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో మరోసారి సమావేశమవుతానని మంత్రి వెల్లడించారు. జిన్నింగ్ మిల్లులు సీసీఐ టెండర్లలో పాల్గొనకపోవడం వల్ల కొనుగోళ్ల ప్రక్రియలో ఏర్పడిన సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లామని తెలిపారు. సీసీఐ అధికారులు, మిల్లర్లతో సచివాలయంలో రెండు దఫాలు సమావేశం నిర్వహించినట్లు మంత్రి చెప్పారు.అధిక వర్షాల కారణంగా పత్తి దిగుబడి ఆశించిన స్థాయిలో రాలేదన్నారు. ఈ నేపథ్యంలో అన్నదాతల ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం ఉపేక్షించదని మంత్రి హెచ్చరించారు. "రాబోయే వారం రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కావాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు.



ఉక్రెయిన్‌లో ప్రయాణికుల రైలుపై

# రష్యా డ్రోన్ దాడి

- దాడి కారణంగా మంటల్లో కాలిపోయిన రైల్లోని కొన్ని బోగీలు
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు
- రష్యాది ఉన్మాద ప్రవర్తన అంటూ జెలెన్‌స్కీ ఆగ్రహం

**అక్టోబర్05,(నిజం చెప్తుతాం)**

ఉక్రెయిన్‌లోని ఉత్తర సుమీ ప్రాంతంలో రైల్వే స్టేషన్‌ను లక్ష్యంగా చేసుకుని రష్యా దళాలు డ్రోన్ దాడులకు పాల్పడ్డాయి. కీవ్‌కు వెళుతున్న ప్రయాణికుల రైలుపై కూడా బాంబులు పడటంతో పలు బోగీలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ దాడి తీవ్రత, ప్రాణనష్టంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడినట్లు సమాచారం.మంటల్లో చిక్కుకున్న ప్రయాణికుల కోసం సహాయక సిబ్బంది గాలిస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. రష్యా చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.



సాగర్ 26 గేట్లు

# ఎత్తివేత

- 587.50 అడుగులకుచేరిన నీటిమట్టం
- జూరాల నుంచి శ్రీశైలానికి కొనసాగుతున్న వరద
- శ్రీశైలం 10 గేట్ల నుంచి నీటి విడుదల

**అక్టోబర్05,(నిజం చెప్తుతాం)**

నాగార్జున సాగర్ డ్యామ్‌కు శ్రీశైలం నుంచి వరద కొనసాగుతున్నది. దీంతో అధికారులు 26 గేట్లు ఎత్తి ఐదు అడుగుల మేర నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. జూరాల ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో అక్కడి నుంచి శ్రీశైలానికి వరద ఉధృతి కొనసాగుతున్నది.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి

# మొండిచెయ్యి



### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

- మోదీ, రేవంత్.. 'బడే భాయ్, చోటా భాయ్': హరీశ్ రావు
- తెలంగాణను మోసం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శ
- తెలంగాణకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని స్పష్టం

**హైదరాబాద్,అక్టోబర్5,(నిజం చెప్తుతాం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ 'బడే భాయ్, చోటా భాయ్' అని, తెలంగాణ ప్రజలను మోసం చేయడంలో వారిద్దరిదీ ఒకే తీరని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకరిది మోసపు చరిత్ర అయితే, మరొకరిది ద్రోహపు చరిత్ర అని, ఈ రెండు పార్టీలు తెలంగాణ పాలిట శత్రువులని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.





ఖలిస్థానీ ఉగ్రవాదంపై

# కెనడా ఉక్కుపాదం

- తమ దేశంలో ఖలిస్థానీ సంస్థలకు నిధులు అందుతున్నాయని అంగీకరించిన కెనడా
- సేవా సంస్థల నుంచి ఉగ్ర కార్యకలాపాలకు నిధుల మళ్లింపు
- ఖలిస్థానీ ఉగ్రవాదాన్ని హమాస్, హెజ్‌బొల్లాలతో పోల్చిన కెనడా నివేదిక

**అక్టోబర్05,(నిజం చెప్తుతాం)**

ఖలిస్థానీ వేర్పాటువాద సంస్థలకు తమ దేశం నుంచే నిధులు అందుతున్నాయన్న వాస్తవాన్ని కెనడా ప్రభుత్వం తొలిసారి అధికారికంగా అంగీకరించింది. ఈ మేరకు దేశంలోని మనీలాండరింగ్, ఉగ్రవాద ఫండింగ్‌పై విడుదల చేసిన ఒక కీలక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొంది. సేవా సంస్థల ముసుగులో జరుగుతున్న ఈ నిధుల మళ్లింపుపై కెనడా ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి.



తమిళనాడులో


# హై అలెర్ట్

- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయన్న వాతావరణశాఖ
- దక్షిణ ద్వీపకల్పంపై అల్పపీడనమే వర్షాలకు కారణం
- 12 జిల్లాలకు భారీ వర్ష సూచన

తమిళనాడులో పలు జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తనున్నాయి. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో నేడు కుండపోత వర్షాలు కురుస్తాయని చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం (ఆర్ఎంసీ) హెచ్చరిక జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# డార్జిలింగ్‌లో కుండపోత

- పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్‌లో ఘోర ప్రమాదం
- కుప్పకూలిన మిరిక్, కుర్సియాంగ్‌లను కలిపే కీలక వంతెన



పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కుండపోత వానల కారణంగా మిరిక్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రకృతి బీభత్సానికి పర్యాటక ప్రాంతాలైన మిరిక్, కుర్సియాంగ్‌లను కలిపే కీలకమైన దూదియా ఐరన్ బ్రిడ్జి పూర్తిగా కుప్పకూలింది. దీంతో ఆ ప్రాంతాల మధ్య రవాణా సంబంధాలు తెగిపోయాయి.

# బీహార్ ఎన్నికల వేళ బురఖాపై వివాదం

- బురఖాలో వచ్చే మహిళలను వెరిఫై చేయాల్సిందేనన్న బీజేపీ
- ఇందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలంటూ ఎన్నికల సంఘానికి డిమాండ్
- బీజేపీ నేతలవి విద్వేష రాజకీయాలంటూ ఆర్జేడీ, కాంగ్రెస్ ఫైర్



**అక్టోబర్5,(నిజం చెప్తుతాం)**

అసెంబ్లీ ఎన్నికల వేళ బీహార్ లో బురఖాపై వివాదం నెలకొంది. ఓటు వేసేందుకు బురఖాలో వచ్చే మహిళలను ఓటర్ కార్డులోని ఫొటోతో సరిపోల్చుకోవాలని బీజేపీ చేసిన డిమాండ్ పై ప్రతిపక్ష ఆర్జేడీ నేతలు మండిపడుతున్నారు. ఇప్పటికే స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే (ఎస్ఐఆర్) చేపట్టి ఓటర్ జాబితాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన నేపథ్యంలో బురఖాపై అభ్యంతరం చెప్పడం అర్థరహితమని వాదిస్తున్నారు.

# అంగరంగా వైభోగముగా దుర్గామాత శోభాయాత్ర


**- మార్కొండయ్య దుర్గామాత కమిటీ ఆర్యవైశ్య సంఘము, దుర్గామాత నిర్వహణ కమిటీ (దర్గా కాలనీ) ఆధ్వర్యములో శోభయాత్ర**

డిండి,అక్టోబర్5 నిజంచెపుతాం:డిండి మండల కేంద్రములో శనివారం రోజున దుర్గామాత శోభాయాత్ర కార్యక్రమం ఘనంగా అంగరంగ వైభోగముగా ఊరేగింపుతో, నృత్యలతో విధులకు గుండా శోభయాత్ర నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గామాతను దుందుబి నదిలో గంగమ్మ ఒడికి తరలించారు. దుర్గ మాతకొరకు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి టపాసుల మోతలు, బ్యాండు చప్పుళ్ల మధ్య యువత నృత్యాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధుల గుండా నిమర్జనోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిండి ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యములో చెన్నకేశవ దేవాలయ అధ్యక్షులు హనుమాన్ల కేశవులు వర్తక సంఘం అధ్యక్షులు పోల వెంకటేష్, అల్లంపల్లి లక్ష్మీనారాయణ గుండె నవీన్ కాసం శ్రీను ఎలకుర్తి దినకర్ వేణుగోపాల్ గుండె మల్లేష్ జూలూరు పద్మ పూల రాధిక వెలకుర్తి పద్మ, రాజ్యలక్ష్మి, కాసం సునీత బిక్మాల సౌజన్య సముద్రాల సంధ్య ఎలక్కుర్తి సంధ్య ఎలక్కుర్తి మౌనిక, దర్గా కాలనీలో దుర్గామాత



నిర్వహణ కమిటీ అధ్యక్షులు పోలం శ్రీను, శ్రీను, భీమా చారి, మార్కొండయ్య దుర్గామాత కమిటీ, పున్న దినేష్, గుర్రం సురేష్ రమేష్ మరియు దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సత్తిబాబు ప్రమాణ స్వీకారం



తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట) చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో..అక్టోబర్ 5..నిజం చెపుతాం న్యూస్..రంగంపేట మండలం చంద్రేడుకు చెందిన మద్దిపూడి సత్తిబాబు అనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఆదివారం పదవి భాద్యతలు స్వీకరించారు. అనపర్తిలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జుత్తుగ సూర్యకుమారి ఛైర్ పర్సన్ గా, పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ



సందర్భంగా సత్తిబాబును ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ నాయకుడు ఎం. గోపాలకృష్ణ(గోపి) తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ.... వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా తనకు అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్ననన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తొలి నుండి తెలుగుదేశం పార్టీకి వీరవిధేయునిగా, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబానికి సన్నిహితుడిగా మెలిగే సత్తిబాబును మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించడం పట్ల చంద్రుడు గ్రామ ప్రజలు, అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సరస్వతీ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 5(నిజం చెప్పుతాం) సరస్వతీ విద్యాలయం పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్యని సన్మానించడం జరిగింది.ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా ఉత్తమమైన వృత్తి అందరు ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.దేశ నిర్మాణం లో ఉపాధ్యాయ వృత్తి మరువలేనిది అని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు ఐలయ్య , చెరుకు విష్ణు,యాసిన్,సుధాకర్,లలిత, మహేశ్వరి, సంతోష, సంధ్య,



మాధవి ,కృష్ణవేణి, గంగా,లక్ష్మి, రేణుకా,ఉపేంద్ర ,లావణ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమం రద్దు..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం అక్టోబర్ 5, (నిజం న్యూస్) కలెక్టరేట్ లో.. సోమవారం నాడు,(06.10.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఘనంగా..గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

రామగుండం అక్టోబర్ 5, (నిజం న్యూస్) గోదావరిఖని చౌరస్తా లోని,మాల సంఘం ఆధ్వర్యంలో..కేంద్రం మాజి మంత్రివర్యులుకీ.శే.శ్రీ. గడ్డం.వెంకటస్వామి 96 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. వెంకటస్వామి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు కొండ.కుమార్ దావు. రమేష్,ఎరుకల. లింగమూర్తి,ఇదా. రాజయ్య,తీగుట్ల. మల్లయ్య,నూకల. మొండయ్య, కనుమల్ల. సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు సీఎం అయ్యేంతవరకు పోరాడుతా

జడ్చర్ల అక్టోబర్ 5 (నిజం చెపుతాం) ఉమ్మడి పాలమూరు బీజేపీ ఎంపీ డీకే అరుణ, తాను తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు మనసులోని మాటను బయటపెట్టారు. ఈ మేరకు ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి వ్యక్తికి ఒక లక్ష్యం ఉండాలని,తాను మరింత ముందుకు వెళ్లాలనుకుంటున్నానని ఆమె అన్నారు. సీఎం కావాలని కోరుకోవడంలో తప్పు లేదని, నిర్ణయం తన చేతుల్లో లేకపోయినా, తొలి మహిళా సీఎం కావడానికి కృషి చేస్తూనే ఉంటానని డీకే అరుణమ్మ వెల్లడించారు.



# పిఠాపురం రాజా ఆశయాలను కొనసాగించాలి

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) అక్టోబర్ 5: -ంభారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పిఠాపురం రాజా 140వ జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా పరిషత్ సర్కిల్లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగాసూరిబాబు మాట్లాడుతూ పిఠాపురం రాజా పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యను అందించాలని ఉద్దేశంతో తన ఆస్తిని విద్యాసంస్థలకు ఇవ్వడం అభినందనీయమన్నారు. పిఠాపురం రాజా స్కూల్, కళాశాల సుమారు 7వేల మంది చదువుతున్నారని, వారిందరికీ నేడు ఉచితంగా విద్యా అభ్యసిస్తున్నారన్నారు. నేడు పాలకులు, యాజమాన్యాలు పిఠాపురం రాజా ఆశయాలు కొనసాగించి పిఆర్ విద్యాసంస్థలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయని చెప్పారు. వాటిని అభివృద్ధి చేయాలని సూరిబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర అధ్యక్ష, కార్యదర్శులు వాసు, సాయిత్, ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా, నగర



నాయకులు సత్యం, అమృత, తేజ, బ్లెస్సి, లోవరాజు, నాని, మణికంఠ, ఆదర్శ్, కరుణ్, గమినివేల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కుల నిర్మూల లక్ష్యంగా కెవిపిఎస్ పోరాటాలు

**- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీపిరి యాకయ్య దుడ్డేల రామ్మూర్తి**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, అక్టోబర్, 05 (నిజం న్యూస్)ఆదివారం 20వ వార్డు పత్తిపాకలో కెవిపిఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారోత్సవాల్లో భాగంగా కెవిపిఎస్ పతాకాన్ని పట్టణ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్ జండా ఎగరవేసినారు అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీపిరి యాకయ్య దుడ్డేలా రామ్మూర్తి మాట్లాడుతూ కుల ఆర్థిక అసమానతలు అంతం చేసేందుకు పోరాటాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు అసమానతల కారణంగా దేశం వెనుకబడి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు సాటి మనిషిని మనిషిగా చూడలేని సమాజంలో మార్పు కోసం సభలు సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్నట్లు తెలిపారు బిజెపి పాలిత రాష్ట్రంలో కుల వివక్ష పెరుగుతున్న అక్కడి ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తుందని విమర్శించారు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను బిజెపి అమలు చేస్తూ దేశంలో మతవిద్వేషాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందుతుందని దుయ్యపడ్డారు కేంద్ర



ప్రభుత్వ కుట్రలను పోరాటాలతో అడ్డుకుంటామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు గొర్రె రవి అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు ఏర్పుగొండ నరసింహారావు ఉపాధ్యక్షులు కర్ణ కంటి రాజు కార్యదర్శి పులిపాక నాగరాజు సహాయ కార్యదర్శి చుక్క వెంకటేష్ గౌరవ అధ్యక్షులు అలువాల ఆనంద్ గౌరవ సలహాదారులు కమిటీ సభ్యులు ములుగురి నరేష్ అలవాల మధు నాతరి పరమేష్ గుండె సాగర్ ఏర్పుల రాజు తప్పెట్ల సాయి ఈ కార్యక్రమంలో లాలయ్య పులిబుజ్జి వెంకన్న ఎర్ర శ్రీను కత్తుల ఎల్లయ్య చేపూరి గణేష్ బట్టు బిక్షపతి పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గా దేవి నిమ్మర్జన వేడుకలు..

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**

శేరిలింగంపల్లి,అక్టోబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్, ఆదర్శ్ నగర్, లింగంపల్లి, బాపునగర్ మరియు చందానగర్ లో శరన్నవరాత్రుల సందర్భంగా 11 రోజుల పాటు పూజాలందుకున్న దుర్గాదేవి విగ్రహాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండప నిర్వాహకులు దుర్గామాత విగ్రహాన్ని అద్భుతంగా అలంకరించి శోభయాత్ర నిర్వహించారు. బాజా భజంత్రీల నడుమ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు సాగింది. మహిళలు, యువతులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ అమ్మవారిని సాగనంపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డీజే స్టెప్పులు వేసి యువతలో జోష్ నింపారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. దసరా



నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న దేవి మాత విగ్రహాల నిమర్జన ఘట్టంలో భాగంగా కన్నుల పండువగా అంగరంగా వైభవంగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు. ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి అస్సిసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, స్లవీడీసీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, ప్రవీణ్, నరేందర్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, రవీందర్, కృష్ణ, ప్రసాద్, సత్యనారాయణ, ప్రణయ్, లింగంపల్లి భగత్ సింగ్ యూత్ ఆయా మండప ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో చేరికలు



**- యువత చేరికలు పార్టీకి పట్టుకొమ్మలాంటిదిబిబిబి**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఓబీసీ మోర్చా, యువ మోర్చా నాయకులకు నియామక పత్రాలు అందజేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్. ఈరోజు మసీదు బండ, కొండాపూర్ పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి, పాపిరెడ్డి నగర్ డివిజన్ నుండి డివిజన్ ట్రెజరర్ విజయ్ కుమార్ , బీజేవైఎం నాయకులు వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ,అధ్యక్షులు బాలు యాదవ్,సమక్షంలో పలువురు యువకులు భారతీయ జనతా పార్టీలు చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితులై, దేశ ,రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీయే సరైనదని గమనించి ఈరోజు యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలుపుతూ,దేశం కోసం, ధర్మం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మనందరం బలపరిచి రేపు రానున్న రోజుల్లో నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగిరే విధంగా కష్టపడి పని చేయాలని సూచిస్తూ. ఈరోజు నూతనంగా ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా మురళి యువమోర్చా అధ్యక్షులుగా రవి కుమార్ నియమితులైనందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రవి కుమార్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ , కవితా ,పవన్ పార్టీలో చేరిన వారు ప్రేమ్, కార్తీక్, హరీష్ శేఖర్, ప్రేమ్, శివ ,భాను, వంశీ ,యశ్వంత్, వినయ్ ,రాము చందు ,విక్కీ, సాయి ప్రణవ్, నవీన్. మొదలగు వారు పాల్గొన్నారు.

**మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ఎదూలాబాద్ లో జరిగిన కాలేరు సాయి బాబా మనవరాలి తొట్టెల కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారితో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



# 130 వ బోస్టన్ మారథాన్ రేసుకు అర్హత సంధించిన మారథాన్ రన్నర్

**- చాలమలశెట్టి నాగభూషణం రావు ను అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 (నిజం చెపుతాం) 74 ఏళ్ల వయసులో అమెరికాలోని బోస్టన్ లో జరగ నున్న 130వ అంతర్జాతీయ బోస్టన్ మారథాన్ రేసుకు అర్హత సాధించిన మల్లాపూర్ వాస్తవ్యుడు చాలమలశెట్టి నాగభూషణం రావు ను అభినందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ సందర్భంగా నాగభూషణం ను శాలువతో సత్కరించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ 74 ఏళ్ల వయసులో కూడా అర్హత సాధించడం ధ్వారా యువతకు స్ఫూర్తినిచ్చారని, వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ వేదికల పైన భారత దేశం తరపున మరిన్ని మారథాన్ రేసు పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, ఒచిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, ధర్మారెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, యాకుబ్ రెడ్డి, ఉస్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ స్టార్ బేబీ స్టూడియో నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 (నిజం చెపుతాం) సప్తగిరి హిల్స్ బోడుప్పల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ స్టార్ బేబి స్టూడియో నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ చిలుక నగర్ మాజీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, జెల్లీ మోహన్ పిట్టల నరేష్ తిరుమలేశ్ రాజు నిర్వహకులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 5 ప్రభుత్వ కొలువులు సాధించిన జునుగురు అభిలాష్ కు నేతకాని సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

జన్నారం,అక్టోబర్ 05,(నిజం చెపుతాం న్యూస్)
జన్నారం మండలంలోని కామనపెల్లి గ్రామానికి చెందిన జునుగురు అభిలాష్ 5 ప్రభుత్వ కొలువులు సాధించడంతో కామన్ పల్లి గ్రామ నేతకాని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జునుగురు అభిలాష్ మాట్లాడుతూ..యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా కష్టపడి చదివితే ఏదైనా సాదించవచ్చుని,అంబేద్కర్ జీవితమే తనకు స్ఫూర్తి అని,తన తండ్రి జునుగురు గంగరాజం నేతకాని కుల సంఘం మొట్ట మొదటగా స్థాపించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చారని,కరోన మహమ్మారి కారణంగా చనిపోయారని ఆయన ఈ సందర్బంగా లేకపోవడం బాధాకరం అని ఆయన కష్టపడే తత్వం నన్ను ఎప్పుడు కష్టపడి,ముందుకు వెళ్లేలా ప్రోత్సహిస్తోందని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సన్మానించిన కుల సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గడ్డి జగన్, ఎస్సి ఎస్టీ



ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు తుంగూరి గోపాల్,జునుగురు వెంకటేష్,జునుగురు ప్రశాంత్,జునుగురు సతీష్ కుమార్,జునుగురు రాజన్న,జునుగురు భూమన్న,జునుగురు లింగన్న,గడ్డి చంద్రశేఖర్,కామెర రాజలింగు,కామెర లచ్చన్న,పసుల పోషన్న,కుల సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌఠ మాజీ ఎంపీటీసీ మాజీ ఉపసర్పంచ్

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్**

నేరడిగొండ అక్టోబర్ 05(నిజం చెపుతాం ) నేరడిగొండ మండలంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ మండలంలోని కౌఠ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జనగే శ్రీధర్ మరియు మాజీ ఉ పసర్పంచ్ మంగలి రవి, బి ఆర్ ఎస్ నాయకులు జనిగే పోచన్న. బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలో సాధారణంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు ఏలేటిరాజశేఖర్ రెడ్డి, ఇట్టిడి రాజురెడ్డి, రవీందర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, రామచందర్ రెడ్డి,నాగభూషణ్ రెడ్డి,సున్నపు శ్రీనివాస్,పాలెపు పోశెట్టి,మెరుగుజగదీశ్వర్ రెడ్డి, లెనిన్ రెడ్డి ,శేఖర్ రెడ్డి,మౌలానా, రాహేల్,ఆసిఫ్,పులిలక్ష్మణ్, యువ నాయకులు ఎండి సద్దాం తదితరులుఉన్నారు.ం

# ప్రయాణికులకు అసౌకర్యంగా ఉన్న చెట్టు కొమ్మలను నరికివేసిన డ్రైవర్






అక్టోబర్ 5 (నిర్మల్ జిల్లా నిజం చెపుతాం ప్రతినిది) నిర్మల్ జిల్లా, సారంగాపూర్ మండలంలో గోలమాడ నుండి నిర్మల్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు అడ్డంకిగా మారాయి. కొమ్మలు తగలడం వల్ల బస్సు అద్దాలు పగులుతున్నాయి. ఈ నేపథ్యంలో, బుధ, శనివారాలలో అల్ట్ డ్యూటీ నిర్వహించే డ్రైవర్ ఇప్ప కొండయ్య, ఆదివారం రోజున సేవా దృక్పథాన్ని ప్రదర్శించారు. సారంగాపూర్ మండలం తాంద్ర (జి) గ్రామ సమీపంలోని మహాలక్ష్మి ఆలయం దాటిన తర్వాత రోడ్డుకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించారు. బస్సును నిలిపివేసి, రాకపోకలకు ఇబ్బంది కలగకుండా కొమ్మలను తొలగించారు. బస్సులోని ప్రయాణికులు డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా నిర్మల్ నుండి గోలమాడకు డ్యూటీ నిర్వహిస్తున్న డ్రైవర్ ఇప్ప కొండయ్య ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ అక్టోబర్ 05(నిజం చెపుతాం) నెరడిగొండ మండలంలోని తేజపూర్ గ్రామానికి చెందిన ఏలేటి నవనీత్ రెడ్డి తండ్రి, బడల శ్రీకాంత్ రెడ్డి మేన మామ గారు స్వర్గస్తులైన విషయం మరియు రెడ్ల గిరూమ్ బాయి స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారికి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి గారిని పలకరించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు




# యువతలో మార్పు రావాలి

స్థానిక ఎన్నికలు జరిగే ఈ సమయంలో యువకులు కలిసికట్టుగా తాము పుట్టిన గ్రామానికి మేలు చేసే సమయం ఆసన్నమైంది. ఈ ఎన్నికల్లో అడుగడుగునా కలిసికట్టుగా గ్రామంలోని గౌరవప్రదంలో ఉండే పెద్దల సూచన తీసుకుంటూ గ్రామానికి మేలు చేసే విధంగా మీ గ్రామంలో ఎన్నికలు జరిగేలా చూసుకునే బాధ్యత మీ మీద ఉంటుంది. లక్షలు ఖర్చుపెట్టి సర్పంచుగా అధికారంలోకి వస్తే గెలిచిన ఆ వ్యక్తి ఊరికి మేలు చేస్తాడా ? లేక ఖర్చుపెట్టిన డబ్బులు నింపుకుంటాడా? ఆలోచించాలి. డబ్బులు లేక సమాజసేవ చేయడానికి రెడీగా ఉన్న వారిని ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నుకునే విధంగా కలిసికట్టుగా పనిచేయాలి. మరో ఐదు సంవత్సరాలు ఊరి అభివృద్ధి ఏ విధంగా ఉండాలో నిర్ణయం తీసుకునే బాధ్యత మీ చేతుల్లో ఉ ంది. అవసరమైతే మీ ఊరి భవిష్యత్తును మార్చడానికి భరిలో నిలవడానికి సిద్ధమవ్వాలి. మద్యానికి డబ్బుకు ఆశపడి ఓటును అమ్ముకోకండి. డిగ్రీలు చదివి నిరుద్యోగంలో ఉన్న యువకులకు



ఒక మంచి అవకాశం. డబ్బులు లేకుండా గెలుస్తాము అనే ఆలోచన ప్రజలలో తీసుకువచ్చేల చేయండి. అప్పుడే మన గ్రామానికి ఒక మంచి నాయకుడిని ఎన్నుకోనే విధంగా మారే అవకాశం ఉంటుంది. కుల మతాలకు అతీతంగా ఊరికి మేలు చేసే వ్యక్తిని సర్పంచ్ గా ఎన్నుకోని గ్రామ అభివృద్ధికి దోహదపడాలి.

# కనుల విందుగా షష్టిపూర్తి మహోత్సవం

నేరడిగొండ అక్టోబర్ 05(నిజం చెపుతాం)ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో పెంట రాజన్న-రుక్మాబాయి లకు షష్టిపూర్తి వార్షికోత్సవం నిర్వహించారు రాజన్న వయసు 95. రుక్మాబాయి వయస్సు 90. వీరి సంతానం 3 కొడుకులు. 6కూతుళ్లు అయితే కొడుకులు కోడళ్ళు బిడ్డలు అల్లుళు మనుమలు మనుమరాళ్లు ముని మనుమలు మనమరాళ్లు మొత్తము కలిపి 68 కుటుంబ సభ్యులు ఉన్నారు. అయితే వీరందరికీ ఒక వినూత్న ఆలోచన వచ్చింది తాతకు- అమ్మకు షష్టిపూర్తి చేయాలని అనుకున్నారు అయితే ఈరోజు అంగరంగ వైభవంగా షష్టిపూర్తి నిర్వహించి తాత - అమ్మకు పెళ్లి కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు మొత్తం కుటుంబ సభ్యులు ఒకే వేదికలో ఇలా కలవడం చాలా సంతోషంగా ఉందని అందరూ కూడా మనుమలు మనుమరాళ్లు కొడుకుల్లు బిడ్డలు కలిసి ఉండాలని రాజన్న - రుక్మాబాయిలు కుటుంబ సభ్యులను దీవించారు. ఇందులో పెంట రమణయ్య, పెంట ప్రభాకర్, పెంట



పెద్దక్క, మండల చిన్నమ్మి, పొట్టవతి ప్రేమల, వేముల కల, గాండ్ల రాజమణి, మెరుగు విజయలక్ష్మి,-స్వామి,పెంట కల్పనా- సునీల్, మండల ప్రేమల -ప్రవీణ్,మండల స్రవంతి - నవీన్, వేముల శ్రీకాంత్, పొట్టవతి సాయికిరణ్. గాండ్ల హర్షవర్ధన్, అవినాష్, మణికంఠ, లాస్మన్న, శంకర్, రాజేశ్వర్, లక్ష్మణ్, స్పందన, మనశ్విని,విగ్నేష్,తదితరులు కుటుంబ సభ్యులు ఉన్నారు

# నిర్మల్ జిల్లా నూతన బిజెపి కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన తాడేవార్ సాయినాథ్

అక్టోబర్ 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు భైంసా పట్టణానికి చెందిన అడ్వకేట్ తాడేవార్ సాయినాథ్ ని బీజేపీ నిర్మల్ జిల్లా కార్యదర్శిగా నియమించామని చెప్పారు. పార్టీ పట్ల సాయినాథ్ చూపిన కృషి,అంకితభావం, సేవా ధోరణిని గుర్తించి ఈ పదవికి




నియమించినట్లు తెలిపారు. భైంసా ప్రాంతంలో పార్టీ బలపరిచేందుకు ఆయన కృషి చేయడం, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించడం పట్ల పార్టీ నాయకత్వం సంతోషం వ్యక్తం చేసిందని తెలిపారు. తాడేవార్ సాయినాథ్ తనపై ఉంచిన నమ్మకానికి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ సిద్ధాంతాల విస్తరణకు మరియు ప్రజల సేవకు మరింత కృషి చేస్తానని అన్నారు.

# ఎన్నికల నియమావళి కారణంగా సోమవారం ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 05 (నిజం చెపుతాం)జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉ న్నందున, సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం నిలిపివేస్తున్నామని, కోడ్ ముగిసిన తర్వాత యథావిధిగా తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు.



# ఈనెల 12న ఆర్మూర్ పట్టణంలో వధూ వరుల పరిచయ వేదికను విజయవంతం చేయండి

**- కొండ్లెపు ముత్యం, మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

వేములవాడ, అక్టోబర్ 05,(నిజం చెపుతాం)ఆర్మూర్ పట్టణంలో ఈనెల 12న ఆదివారం రోజున జరగబోయే వధూవరుల పరిచయ వేదికను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం పిలుపునిచ్చారు. ఆదివారం వేములవాడ మోచి సంఘం భవనంలో వధూ-వరుల పరిచయ వేదిక కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం మాట్లాడుతూ వధూవరుల పరిచయ వేదిక మన కుల ఐక్యతకు ప్రతీక, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో పాల్గొని, యువతీ యువకుల భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడాలి అన్నారు. మోచి సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఒక్క మూచీలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వధువులు తక్కువగా ఉన్న ఇలాంటి సమయంలో ఈ పరిచయ వేదిక ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్య అభ్యాసం, , సామాజిక పురోగతితోనే కుల అభివృద్ధి సాధ్యమని ముత్యం పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆర్థికంగా, విద్యా పరంగా



ముందుకు సాగి, ప్రభుత్వ రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యతోనే ప్రతి సమస్యను పరిష్కరించుకోవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కల్పించే రిజర్వేషన్లు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోచి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్షపతి, బాలయ్య, చిన్న బాలయ్య, గోపి,నాయకులు ముఖేష్,రాజేశం, శ్రీనివాస్, మహేష్, శ్యామ్ తో పాటు తదితరులు ఉన్నారు.

# అలుగు పొలుసులు స్మగ్లింగ్ ముఠా అరెస్టు

హనుమకొండ: అలుగు(పాంగోలిన్) పొలుసులు రవాణా చేస్తున్న ముఠాను డీఆర్ఐ అధికారులను ఆదివారం అరెస్టు చేశారు. నిందితుల్లో నలుగురు ఉన్నారని, వారి నుంచి 6.53 కిలోల అలుగు పొలుసులు స్వాధీనం చేసుకోని



హనుమకొండ అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. చైనాతోపాటు దక్షిణాసియాలో అలుగు పొలుసులకు భారీ డిమాండ్ ఉందని డీఆర్ఐ అధికారులు వెల్లడించారు. విక్రయించేందుకు ఏజెంట్ల వద్దకు తీసుకెళ్తుండగా నిందితులు డీఆర్ఐ అధికారులకు పట్టుబడినట్లు తెలిపారు.

## గ్రూప్ 2 ఆఫీసర్ ని సన్మానించిన రాజకీయ ప్రముఖులు, గ్రామ పెద్దలు



పాలేరు, కోరుట్లగూడెం. అక్టోబర్ 05 (నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోరుట్లగూడెం గ్రామంలో గ్రూప్ 2 ఆఫీసర్ ని సన్మానించిన పొట్ట పెంజర నాగులు, బచ్చలకూరి శ్రీను, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ. బచ్చలకూరి వీరయ్య. నేలకొండపల్లి మండలం కోరుట్ల గూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి అజయ్ కుమార్ గ్రూప్ 2 ఉద్యోగం సంపాదించినాడు. ఈ సందర్భంగా కోరట్ల గూడెం గ్రామంలోని పాఠశాల ఆవరణలో కోరుట్ల గూడెం గ్రామం ప్రజలు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా పొట్టపెంజర నాగులు మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాడి సాధించిన వర్గీకరణ ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా మాదిగ జాతి బిడ్డలకు వర్గీకరణ ఫలాలు అందినాయని పేర్కొన్నారు. మరియు బచ్చలకూరి శ్రీను మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో తల్లిదండ్రుల సహకారంతో ముందు ముందు కూడా మాదిగ జాతి బిడ్డలు కష్టపడి చదువుకొని అజయ్ ని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి మంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని కృష్ణ మాదిగ స్ఫూర్తితో ముందుకు పోవాలని సూచించినారు.

## ఎంబీబీఎస్ లో సీటు సాధించిన విద్యార్థినీని సన్మానించిన సాయిని ప్రసాద్ నేత



జన్నారం,అక్టోబర్ 05,(నిజం చెపుతాం న్యూస్)
ఇటీవల జాతీయస్థాయి నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణతపొంది ఎంబీబీఎస్ అడ్మిషన్ సీటును సాధించిన జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన బోర్లకుంట లక్ష్మీ పోషలింగు కుమార్తె తేజస్వినినీ ఎస్ సి టి సంస్థ చైర్మన్,నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత ఘనంగా శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ తేజస్విని జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకును సాధించి కామినేని వైద్య కళాశాల హైదరాబాద్ నందు అడ్మిషన్ పొందడం అభినందనీయమని తెలిపారు.తండ్రి పోషలింగు ప్రోత్సాహంతో,వారి కుటుంబ సభ్యుల ప్రోత్బలంతో ఉన్నతంగా చదివి నేడు మంచి ర్యాంకు సాధించడం నిజంగా గర్వించదగినదిగా తెలియజేస్తూ వారి తల్లిదండ్రులకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.తేజస్విని సాధించిన ఘనతను స్ఫూర్తిగా తీసుకొని మురిమడుగు గ్రామ విద్యార్థిని విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.పిల్లలు అద్భుత విజయాలను సాధించినప్పుడు తల్లిదండ్రులు సంతోషిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల మాజీ వైస్ ఎంపీపీ బోర్లకుంట ప్రభుదాస్, గ్రామ పెద్దలు కమలాకర్ రావు,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు తుంగూరి గోపాల్,మురిమడుగు గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ జాడి జగన్,ఉపాధ్యాయులు రత్నం తులసిపతి,జాడి రాజలింగు,తుంగూరి వెంకటరాజం,మండల నాయకులు బోర్లకుంట రాజు,వెంకట్,జునుగురి మల్లయ్య,రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానాల ద్వారా అందరికీ న్యాయ ఫలాలు దక్కాలి









- తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్
- తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ ఆన్లైన్ ద్వారా శిలా ఫలాకాన్ని ఆవిష్కరణ
- హై కోర్టు న్యాయమూర్తులు అనిల్ కుమార్ జూకంటి, మాధవి దేవి, భూమి పూజకు శంఖుస్థాపన
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 05 (నిజం చెపుతాం)

వనపర్తి జిల్లా కేంద్రంలో రూ.81 కోట్ల వ్యయంతో, 20 ఎకరాల స్థలంలో నూతనంగా నిర్మించనున్న 10o2 కోర్టు(పోక్సో, ఫ్యామిలీ కోర్టు కాంప్లెక్స్ తో కలిపి) భవన సముదాయానికి తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ ఆన్లైన్ ద్వారా శిలా ఫలాకాన్ని ఆవిష్కరణ చేయగా, హై కోర్టు న్యాయమూర్తులు అనిల్ కుమార్ జూకంటి, మాధవి దేవి భూమి పూజ, శంఖుస్థాపన చేశారు.శంకుస్థాపనకు ముందు వనపర్తి జిల్లాకు విచ్చేసిన ముఖ్య అతిథులు హై కోర్టు న్యాయమూర్తులకు ఆర్ అండ్ బీ అతిథి గృహంలోజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల పూల మొక్కలు ఇచ్చి సాధారంగా ఆహ్వానం పలికారు. అనంతరం శంకుస్థాపన ప్రదేశంలో న్యాయమూర్తులు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. కోర్టు భవన నిర్మాణ ప్రాంగణంలో ముఖ్య అతిథులు మొక్కలు నాటారు.ముఖ్య అతిథులతో పాటు రిటైర్డ్ జడ్జి, తెలంగాణ ఈఆర్సీ ఛైర్మన్ డి నాగార్జున, వనపర్తి జిల్లా న్యాయమూర్తి ఎం ఆర్ సునీత, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, పీ పీ కిరణ్ కుమార్ ఉన్నారు.తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ నూతన న్యాయస్థానాల్లో మెరుగైన వసతులతో అందరికీ న్యాయ ఫలాలు దక్కాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. పవిత్రమైన విజయదశమి పర్వదినాల సమయంలో వనపర్తి జిల్లాలో నూతన కోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం ఆనందకర విషయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కోర్టు నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షిస్తూ అందరికీ అభినందనలు తెలియజేశారు. శంకుస్థాపన అనంతరం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో హైకోర్టు న్యాయమూర్తులు సభను ఉద్దేశించి మాట్లాడారు.జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం శుభ పరిణామం అన్నారు. న్యాయవ్యవస్థలో ప్రజలందరికీ న్యాయం చేకూర్చడం కోసం మంచి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఇప్పుడు న్యాయవ్యవస్థను బలోపేతం చేసే దిశగా నిర్మిస్తున్న ఈ నూతన కోర్టు కాంప్లెక్స్ అందరి ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ నూతన కోర్టు భవన నిర్మాణం కోసం అందరి కృషి ఉందన్నారు. అదేవిధంగా జిల్లాలో లీగల్ లిటరసీ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. జస్టిస్ మాధవి మాట్లాడుతూ తాను ఉమ్మడి పాలమూరు జిల్లా ఆడబిడ్డ నే అని చెబుతూ, వనపర్తిలో సంస్థానాదిషుల కాలం నుంచే న్యాయస్థానాలు ఏర్పాటు చేసి ప్రజలకు న్యాయం అందించే వ్యవస్థ ఉందని చెప్పారు. నూతన కోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి అడగులు పడడంలో వనపర్తి బార్ అసోసియేషన్ సభ్యులు అయిన తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషి ఉందన్నారు. దేవాలయం లాంటి ఈ కోర్టు భవనంలో ప్రతి ఒక్కరికి న్యాయ ఫలాలు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి లో నూతన కోర్టు భవన నిర్మాణానికి అడుగులు పడటం శుభపరిణామం అని, ఇది తనకు ఎంతో మరచిపోలేని రోజు గా చెప్పారు. దేవాలయం లాంటి న్యాయస్థానంలో అందరికీ న్యాయ ఫలాలు అందాలని ఆకాంక్షించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి సంస్థానాదీషుల కాలం నుంచే కవులు కళాకారులకు పుట్టినిల్లు అని చెప్పారు. తిరుపతి వేంకటకవులను సైతం సత్కరించిన చరిత్ర వనపర్తికి ఉందని చెప్పారు. నేడు నూతన కోర్టు భవన నిర్మాణంలో భాగంగా పోలీసుశాఖకు అవసరమైన సదుపాయాల గురించి న్యాయమూర్తి మాధవి దేవిని కోరగా ఆమె సానుకూలంగా స్పందించినట్లు చెబుతూనే ఆమెకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వనపర్తి బార్ అసోసియేషన్ తరపున ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా లీగల్ అథారిటీ సెల్ కార్యదర్శి రజిని, న్యాయమూర్తులు, న్యాయవాదులు,బార్ అసోసియేషన్ సభ్యులు, ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో..చేరికలు





రామగుండం అక్టోబర్ 5, (నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. అంతర్గాం మండలానికి చెందిన,బీఆర్ఎస్ నాయకులు పార్టీ నాయకులు ఉమ్మడి రామగుండం మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగయ్య ఆధ్వర్యంలో..ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ కండువా కప్పి,కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా..పొట్యాల మాజీ సర్పంచ్ వేల్పుల సమ్మన్న,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆర్మూల మల్లేష్,గుమ్ముల తిరుపతి,గోలివాడ రాజేష్,బోరే శ్రీకాంత్ తదితర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.తదనంతరం అంతర్గాం మండల ప్రధాన కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కృషి చేయాలి.పార్టీ బలోపేతం కోసం అందరం ఐక్యంగా పని చేయాలి.పదవులు ప్రతి ఒక్కరికీ తప్పక వస్తాయి.ఎవ్వరూ అధైర్య పడవద్దు.మీకు అండగా నేను ఉన్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## వర్షంలో కూడా ఆగని అన్నదాన సేవలు..

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు**



వేములవాడ,అక్టోబర్ 05,(నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1626 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున వర్షాన్ని కూడా లెక్కచేయక అన్నార్తులు ఆహారం ఎదురు చూస్తుంటారన్న ఉద్దేశ్యంతో లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా అమ్మమ్మ జ్ఞాపకార్థం బుర్ర శిహన్ గౌడ్ శాశ్వతదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్కసారక్క గద్దెలు పునర్నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే





రామగుండం అక్టోబర్ 5, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ గోదావరి బ్రిడ్జి సమీపంలోని,సమ్మక్క, సారక్క గద్దెలు పునర్నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా..ఎమ్మెల్యే మాట్లాడుతూ, పునర్నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులు కోరారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతను కాపాడుతూ,గడువు లోపల పూర్తి చేయాలని సూచించిన ఎమ్మెల్యే,ఈ ప్రాంతం భక్తుల రాకపోకలకు ముఖ్యమైనదని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో..స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్..

**- నందిగామ పురుషోత్తమరావు ఆధ్వర్యంలో వనమా సూరి పెట్రోల్ బంక్ వద్ద అన్నదానం!**





మధిర / అక్టోబర్, 5 నిజం చెపుతాం సూర్య భగవానుని ఆశీస్సులతో "ప్రతి ఆదివారం అన్నదానం" కార్యక్రమాన్ని మధిరలోని వైరా రోడ్డు వనమా సూరి పెట్రోల్ బంక్ నందు గల వనమా సూరి పెట్రోల్ బంకు వద్ద నందిగామ పురుషోత్తమరావు ఆధ్వర్యంలో అనాధలకు, అన్నార్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు %+ఎ%, అరుణ్ లు ముఖ్య అతిథులకు హాజరై ప్రారంభించారు. అన్నదాత : సాయి సేవా దళ్ కోఆర్డినేటర్ లిచెడే సీతారాములు, ధర్మపత్ని పద్మ, కుమారుడు అయ్యప్ప, కోడలు రమ్య సహాయం అందించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి), మధిర ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ చారుగుండ్ల నరసింహమూర్తి, బాణాల శంకరాచారి, విజయభాస్కర్, బట్టా గోవిందరాజు, వేములపల్లి శ్రీనివాసరావు, నందిగామ జగన్మోహన్రావు, ఇరుకుళ్ళ నాగేశ్వరరావు, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ, జల్లా రాధాకృష్ణ, నందిగామ తమన్, నందిగామ నీలిమా లక్ష్మి, కేతేపల్లి సతీష్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 9ను రద్దు చేయాలి.. సుప్రీంకోర్టులో పిటిషన్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26న జీవో నంబర్ 9 జారీ చేసింది. ఈ జీవో ను సవాలు చేస్తూ వంగ గోపాల్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చర్య సుప్రీంకోర్టు సూచించిన రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఉల్లంఘించిందని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ కేసును అక్టోబర్ 6న జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన డివిజన్ బెంచ్ విచారించనుంది.షెడ్యూల్డ్ కులాలకు 15 శాతం రిజర్వేషన్లు, షెడ్యూల్డ్ తెగలకు 10 శాతం రిజర్వేషన్లతో కలిపి

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా మహిళా స్నేహితుల గాజుల పండగ

### -వంటా వార్పు, ఆట, పాటలతో గాజుల సవ్వడి





లోకేశ్వరం, అక్టోబర్ 05(నిజం చెపుతాం) మహిళా స్నేహితుల గాజుల పండగ ట్రెండ్ గా మారింది.దోస్తులు గాజులు వేసుకుంటే బాగుంటారన్న సాంప్రదాయంతో ఏకీభవించి మహిళాలు గ్రాండ్ గా ఈ గాజుల సవ్వడి పండుగ జరుపుకొంటున్న విషయం విధితమే. ఆదివారం లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన మహిళలు గాజుల పండగను కన్నుల పండుగల నిర్వహించుకొన్నారు. గల్లి మహిళలందరు స్థానిక ఆదివారం దేవి సన్నిధిలో ఏకరూప దుస్తులను ధరించి,ముందుగా గోరింటాకును ఒకరినొకరు పెట్టుకొన్నారు. అందరు పసుపు,కుంకుమ,పూలు ధరించి సాంప్రదయ బద్దంగా ఒకరినొకరు వారి స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ గాజులు వేసుకొన్నారు. అనంతరం వంటలు చేసుకొని భోజనాలు చేశారు.తదనంతరం కాలక్షేపనికి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని కబాడీ, కోకో తదితర ఆటలను ఆడారు.అంత్యక్షరీ మరియు పాటలు పాడుతూ ఆనందోత్సహల మధ్య గాజుల పండగను నిర్వహించుకొన్నారు.

# మంత్రి పొంగులేటి ని మర్యాదపూర్వకంగా కలిసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీ..

### - మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి,అరుణ్ లను అభినందించిన మంత్రి పొంగులేటి..



మధిర అక్టోబర్ 5 నిజం చెపుతాం మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో డాక్టర్ కోటా రాంబాబు ముఖ్య అనుచరుడు కంభంపాటి సురేష్ వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జివి అరుణ్ లను మంత్రి పొంగలేటి ప్రత్యేకంగా అభినందించారు. ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కు నా వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిలు చారు గుండ్ల నరసింహమూర్తి , బాణాల శంకరాచారి, కార్యవర్గ సభ్యులు ఎన్ విజయభాస్కర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప ఉదారత చాటుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మున్నా భాయ్

### - 200 గజాల స్థలం కంసాన్ పల్లి గ్రామానికి ధారదత్తం







షాద్ నగర్ అక్టోబర్ 5( నిజం చెపుతాం)బీఇంతింతై వటుడింతై అన్నట్టు చిన్నప్పటి నుండి కష్టపడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో అంచలంచలుగా ఎదుగుతూ ఆర్థికంగా స్థిరపడి ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుండి ప్రజల దీవెనలు అందుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మున్నా భాయ్ తన పుట్టిన ఊరు కు ఎదో చేయాలనీ సంకల్పించి ఈ రోజు కంసాన్ పల్లి గ్రామం లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కంసాన్ పల్లి గ్రామం చౌరస్తా లో తన పేరు మీద గల 200 గజాల స్థలం సుమారు 50 నుండి 60 లక్షల ప్రాపర్టీ తన తాత పేరుమీద ఊరికి ఇస్తున్నట్టు ప్రకటించారు. అంతేకాకుండా ఆ స్థలం లో బస్టాండ్ నిర్మాణం చేపట్టి ఇస్తానని మాటిచ్చారు.అలాగే గ్రామం లో ఏ సమస్య ఉన్న తనవంతు సహాయసహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్నా భాయ్ కు అభినందనలు తెలియజేశారు. అలాగే గ్రామస్తులు మున్నా భాయ్ గొప్ప మనుసును పొగుడుతూ ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, శ్రీకాంత్ రెడ్డి, రఘు నాయక్, శివశంకర్ గౌడ్,వీర్లపల్లి అన్వార్,కృష్ణ,ముబారక్ అలీ ఖాన్, అశోక్, లో కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ మల్లయ్య, శేఖర్,మాజీ సర్పంచ్ యాదయ్య, సాయ్యిద్, అన్వార్, వాహబ్, యాదగిరి, సత్యం, చెన్నయ్య, శ్రీకాంత్,సురేష్, సోహ్రబ్ మరియు గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ విజేత డిఎస్పీ దాసరి రాహుల్‌కి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం





నేరేడుచర్ల, అక్టోబర్ 5/నిజం చెపుతాం న్యూస్: లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో, క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్.యూసుఫ్ అధ్యక్షతన, ఇటీవల నిర్వహించిన గ్రూప్%-%1 పరీక్షల్లో డి.ఎస్.పి.గా ఎంపికైన దాసరి శ్రీనివాస్, సరితల కుమారుడు దాసరి రాహుల్ కి ఘన సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ బట్టు మధు, లయన్ చల్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూచిన్న వయసులోనే గ్రూప్%-%1 లో ఉత్తీర్ణత సాధించడం ఎంతో గొప్ప విషయం.రాహుల్ పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యసాధనకు ప్రతీక. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోని లక్ష్యాలను చేరుకోవాలని" అని అ న్నా ౦ ౕ ౧ . ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ సభ్యులు కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు,చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి, కొప్పుల రంగారెడ్డి, రావులపల్లి ప్రసాద్, పూర్వ అధ్యక్షులుసుంకర క్రాంతి కుమార్, దేవులపల్లి శంకరాచారి,కందిబండ శ్రీనివాసరావు బాలవెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు, రాంబాబు మాజీ కౌన్సిలర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో దీర్ఘకాలిక రోగులకు మందుల పంపిణీ

రామగుండం అక్టోబర్ 5, (నిజం న్యూస్) సింగరేణి సీ %డ%.ఎండి. ఎన్.బలరాం ఐ.అర్.ఎస్ ఆదేశాల మేరకు,ఆదివారం రోజున అర్జీ.1ఏరియా స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ నందు,అర్జీ.1ఏరియా జి.ఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో..సింగరేణి ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ బి.అంబికా పర్యవేక్షణలో.. హైదరాబాద్ ఒమేగా హాస్పిటల్ వారిచే గుండె నరాలు,కిడ్నీ యూరాలజీ వ్యాధులకు సంబంధించిన టువంటి,డాక్టర్లు సింగరేణి ఉద్యోగులకు మరియు విశ్రాంత కార్మికులకు పరీక్షలు చేసి,మందులు పంపిణీ చేశారు. సింగరేణి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ అంబికా మాట్లాడుతూ..సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సేవలు హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్స్ వారిచే,నెలలో రెండుసార్లు సూపర్ స్పెషాలిటీ క్యాంపు నిర్వహించడం,సింగరేణి కార్మికులకు మరియు విశ్రాంత కార్మికులకు వైద్య సేవలు అందించడం ఎంత గొప్ప విషయమని,ఇట్టి సూపర్ స్పెషాలిటీ వైద్య సదుపాయాలని సింగరేణి కార్మికులు మరియు విశ్రాంత కార్మికులు అధిక సంఖ్యలో..హాజరు వారి యొక్క అనారోగ్య సమస్యలను డాక్టర్లచే తగిన వైద్య పరీక్షలు చేయించుకోవటం జరిగింది.ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం చంద్ర శేఖర్,డి.వైసి.ఎం.ఓ డా.ప్రసన్న కుమార్, ఒమేగా హాస్పిటల్ స్పెషలిస్ట్ డాక్టర్లు,సింగరేణి ఏరియా హాస్పిటల్ డాక్టర్లు మరియు సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్,పి.ఓ.ఎ. మురళి,మార్టిన్ నిర్మల కుమారి,హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానికంపై 'ప్లాన్ బీ'!

### - 6, 8 తేదీల్లో సుప్రీం, హైకోర్టుల్లో బీసీ రిజర్వేషన్, చట్ట సవరణపై విచారణ.
### - కోర్టు తీర్పుల ఆధారంగా వెంటనే స్పందించేందుకు సిద్ధమైన ప్రభుత్వం.
### - ప్రతికూల తీర్పులు వస్తే పాత రిజర్వేషన్ల ప్రకారం వారం ఆలస్యంగా ఎన్నికలు.
### - కొత్తగా షెడ్యూల్ విడుదల చేసి ఎన్నికల నిర్వహణకు పీఆర్ శాఖ ప్రణాళిక.
### - బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ నిర్ణయం తీసుకొనే వరకు వేచిచూసే మరో ప్లాన్




పాలేరు, అక్టోబర్ 05 ( నిజం చెపుతాం న్యూస్ )

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో న్యాయపరమైన చిక్కులు ఎదురైతే, అందుకు అనుగుణంగా వ్యూహాన్ని మార్చుకుని 'ప్లాన్ బీ'ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనట్టు సమాచారం. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన, మొత్తంగా 50 శాతం పరిమితికి మించి రిజర్వేషన్ల అమలుపై న్యాయస్థానాల్లో ప్రతికూల తీర్పులు వస్తే, ఏం చేయాలనే దానిపై పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికను సిద్ధం చేసినట్టు తెలిసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు ఈ నెల 6న సుప్రీంకోర్టులో, 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నాయి.కోర్టుల వైపు అందరి చూపు.పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉ ండగా, ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ జీవోను కొట్టేయాలని గత నెల 27న ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి విదితమే. ఆ పిటిషన్‌పై ఈ నెల 8న హైకోర్టు విచారణ జరపనుంది. నాటి విచారణలో బిల్లు ఇంకా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండగా జీవో ఎలా జారీ చేస్తారని ప్రభుత్వాన్ని కోర్టు ప్రశ్నించింది.ఈ దశలో రిజర్వేషన్ల పెంపుదలను ఆమోదించలేమని, అదేవిధంగా ఎలాంటి నిలిపివేత ఆదేశాలు జారీ చేయలేమని తెలిపింది. ఒకవేళ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ జారీచేసినా. పిటిషన్లు ముందే దాఖలు చేసినందున మెరిట్ ఆధారంగా విచారణ చేస్తామని తెలిపింది. తాము ఇచ్చే తీర్పు మేరకే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తేల్చి చెప్పింది. దీంతో 8న కోర్టు ఏం తేలుస్తుందన్నదానిపై ఆసక్తి నెలకొంది.పాత రిజర్వేషన్ల ప్రకారమూ సిద్ధమే.సుప్రీం, హైకోర్టుల్లో వ్యతిరేక తీర్పులు వస్తే పాత రిజర్వేషన్ల పద్ధతిలోనే (50 శాతానికి లోబడి) ఎన్నికలు నిర్వహించేందుకు కూడా పీఆర్ శాఖ సన్నాహాలు చేసుకుంటున్నట్టు చెబుతున్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్టీ, ఎస్సీల రిజర్వేషన్లను ఖరారు చేసినందున, వాటిని అలాగే ఉంచి గతంలో మాదిరిగా బీసీలకు 23 శాతం రిజర్వేషన్ల కల్పనకు మొగ్గుచూపే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఓటర్ల జాబితాల ఆధారంగా గ్రామపంచాయతీల్లోని వార్డులవారీగా ఫొటోలతో కూడిన ఓటర్ జాబితాలు ఇప్పటికే సిద్ధమయ్యాయి.కోర్టుల తీర్పు మేరకు ప్రభుత్వం మళ్లీ బీసీ కోటాపై తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా బీసీ, అన్ రిజర్వ్‌డ్ రిజర్వేషన్లను ఖరారు చేసి, వారంలోనే మరోసారి ఎన్నికల షెడ్యూల్ జారీ చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే ఎస్ఈసీ జారీచేసిన ఎన్నికల షెడ్యూల్స్ మార్చి వారం రోజుల అంతరంతో నిర్వహించేలా మరోసారి షెడ్యూల్‌ను జారీచేసే అవకాశాలున్నాయనే చర్చ జరుగుతోంది.అవసరమైన మార్పులు చేశాక మండల, జిల్లా పరిషత్ ఎన్నికల తొలివిడత నోటిఫికేషన్ 9వ తేదీకి బదులు 16న జారీచేసి, ఎన్నికలను 23వ తేదీకి బదులు 30న నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇలా మిగతా నాలుగు విడతలకు కూడా వారం రోజుల అంతరంతో నోటిఫికేషన్, మిగతా దశల ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్టు తెలిసింది. ఇలా గతంలో ప్రకటించిన విధంగా నవంబర్ 11కు బదులు 18న ఎన్నికల ప్రక్రియను ముగించే అవకాశం ఉందని చెబుతున్నారు.బిమరో నెల వేచి చూస్తే ఎలా ఉంటుంది? రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే పట్టుదలతో ఉన్న పక్షంలో అసెంబ్లీ ఆమోదం పొందిన బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకునే గడువు వరకు వేచి ఉండే అవకాశం లేకపోలేదని అధికారపార్టీ నేతలు చెబుతున్నారు. పెండింగ్ బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్‌లు మూడు నెలల్లోగా తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే అవి ఆమోదం పొందినట్టు భావించాలని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. కాగా, మొదటి రెండు పర్యాయాలు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు, ఆర్డినెన్స్‌లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉ న్నాయి. ఆ తర్వాత స్థానిక ఎన్నికల్లో 50 శాతం పరిమితికి మించి రిజర్వేషన్ల అమలుపై (పీఆర్ చట్టానికి సవరణలతో) అసెంబ్లీ ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. మరో 25 రోజులైతే ఆ బిల్లును పంపి 90 రోజులు అవుతుంది. అందువల్ల దీనితోపాటు సుప్రీంకోర్టు, రాష్ట్రపతి నుంచి వచ్చే స్పందనల కోసం మరో నెల వేచి చూస్తే ఎలా ఉంటుందనే చర్చ కూడా అధికార వర్గాల్లో సాగుతోంది.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు






### - సారీస్ ఆఫ్ ఇండియా ఎగ్జిబిషన్
### - అలరించిన భరతనాట్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 5 (నిజంచెపుతాం) ఉ ప్పల్ మినీ శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా ఎక్సహిబిషన్ సందర్బంగా ఆదివారం సముద్రాల మాధవి రామానుజం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి అలరింపు మూషిక వాహన శివస్తుతి అన్నమాచార్య కీర్తన, మురుగన్, నవరసహీల, జతిస్వరం, భైరవి శతకం, ఆధ్యాత్మ రామాయణ కీర్తన, అర్ధనారీశ్వర స్తోత్రం అంశాలను అదవిత, అక్షయ, చిన్మయి, అనన్య, జ్యోతి నిహిత, నిత్యా, సుముఖి, హాన్వి, వర్షిణి, యశస్విని, తన్మయీ, సంజన, ఆఘ్న్యా,హంసిని,స్వాతి రితిక, యాత్విక, సాత్విక, మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

# బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### - కాంగ్రెస్ పార్టీలో చేరిన రాంపూర్ మాజీ సర్పంచ్ లు, నాయకులు
### కాంగ్రెస్ పార్టీతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యం అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి రోజు రోజుకు భారీగా చేరికలు జరుగుతున్నాయి



ఇచ్చోడ అక్టోబర్ 05,(నిజం చెపుతాం) నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారి సమక్షంలో బజార్ హత్నూర్ మండలంలోని రాంపూర్, జల్లుగూడ, సోనే రావు గూడ గ్రామస్తులు దాదాపు 50 మంది బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆడే గజేందర్ గారు స్వాగతం పలికారు చేరిన వారిలో మాజీ సర్పంచ్ లు తొడసం గోవింద్ రావు,మాజీ సర్పంచ్ సుభాష్ దుర్వే, తొడసం అనూత్ పటేల్, రంజీ పటేల్, పెందుర్ లింగు, టీ గోద్రా, గెడం పంద్రం,సిడం సోనే రావు, పెందుర్ ముకుంద్ రావు, పెందుర్ విఠల్, మాడవి శేషారావు, చకటి హనుమంతు, మడవి నాగొరవు, టి రాహుల్, కుమ్రా కేశవ్, కొడప సుదర్శన్, పెందుర్ శేఖర్, మాడవి మంథు, యం రాములు దాదాపు 60 మంది చేరారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ బజార్ హత్నూర్ మండల జడ్పీటీసీ, మరియు అన్ని ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకుందామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు రాథోడ్ రమేష్ నాయక్, పెందుర్ దేవురావు పటేల్, పాక్స్

# ప్రజా సమస్యలపై జర్నలిస్టులు చైతన్యం చేయాలి

**- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 5(నిజం న్యూస్)ప్రజా సమస్యలపై జర్నలిస్టులు ప్రజలను చైతన్యం చేయాలని, వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫోరమ్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని కేఎస్ఆర్ స్కూల్ లో టిడబ్ల్యూజేఎఫ్ నర్సంపేట నియోజకవర్గ స్థాయి సమావేశం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, కొమ్ము రాజు ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరుగకుండా రక్షణ కల్పించేందుకు గతంలో అటాక్స్ కమిటీ ఉండేదని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం అది లేకపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టులు నియమ నిబంధనల మేరకు నిజాయితీతో పనిచేయాలని, సోషల్ మీడియాలో వేగంగా ప్రచారం జరిగే ఈ కాలంలో నిర్ధారించుకున్న తర్వాతే వార్తలు రాయాలని సూచించారు. సమాజంలోని సమస్యలను అధ్యయనం చేసి వార్తలు రాయడం ద్వారా ప్రజలకు మార్గదర్శకత్వం ఇవ్వాలని, నైతిక విలువలు పాటిస్తూ హుందాతనంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను వృత్తిపరంగా తీర్చిదిద్దే కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిరుపేద విద్యార్థులు చదువు నుండి దూరమవుతున్నందున వారికి సహకరించేలా జర్నలిస్టులు కృషి చేయాలని కోరారు. 10 ఏళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, ఒక్క సొసైటీకి కూడా స్థలం కేటాయించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.



జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను పరిశీలించి ప్రభుత్వం ప్రత్యేక పాలసీ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.
అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో ప్రభుత్వం జాప్యం చేస్తోందని, గడువు డిసెంబర్ వరకు పొడిగించడం సరిపోదని తెలిపారు.
ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మచ్చిక వెంకటేశ్వర్లు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం రంగాల్లో ప్రభుత్వం సహకరించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నర్సంపేట నియోజకవర్గ అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్: కుంటమల్ల అరవిందో్-కన్వీనర్లు: వల్లాజీ సురేష్, కల్లెపు ప్రణీత్, బాధావత్ రవి, భూక్య వెంకట్, దోనాల రమేష్, ఇంగోలి అశోక్ రావు, ఈదుల కృష్ణ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు జినుకల రాజినికుమార్, కొండపర్తి చంద్రమోహన్, కల్లెపు వెంకటేశ్వర్లు, వివిధ మండలాల రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్నం బాట పట్టిన పల్లె వాసులు






**- దసరా సెలవులు ముగియడంతో పట్నానికి చేరుకుంటున్న ప్రజానీకం**
**- విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి65 పై కొనసాగుతున్న వాహనాల రద్దీ**
**- చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రధాన కూడళ్ల వద్ద నెమ్మదిగా కదులుతున్న వాహనాలు**
**- ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రంగంలోకి దిగిన పోలీసులు**

చౌటుప్పల్,అక్టోబర్05 (నిజంచెపుతాం):దసరా పండుగ ముగియడంతో సొంత ఊర్ల నుండి ప్రజలు,తిరిగి హైదరాబాద్ కు చేరుకుంటున్న తరుణంలో జాతీయ రహదారి 65 పై వాహనాల రద్దీ కొనసాగుతుంది. కార్లు,ఆర్టీసీ బస్సులు,ప్రైవేట్ వాహనాలు ఒకదాని వెంట మరొకటి బారులు తీరాయి. దీంతో చిట్యాల,పంతంగి టోల్ ప్లాజాల వద్ద రద్దీ నెలకొంది. వాహనాలు నెమ్మది నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. ముఖ్యంగా చౌటుప్పల్ పట్టణం జాతీయ రహదారి65 పై ప్రధాన కూడళ్లైన వలిగొండ ఎక్స్ రోడ్ మరియు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. జాతీయ రహదారి65 పై ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా స్థానిక పోలీసులు మరియు ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి,ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీసులు సేవలందిస్తున్నారు.

# మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించాలి

**- వాల్మీకి బోయలను తిరిగి ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి**
**- రాష్ట్రంలో కొత్తగా ఇంటి గ్రేటేడ్ స్కూల్ కు మహర్షి వాల్మీకి పేరు పెట్టాలి**
**- ట్యాంక్ బండి పై వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయాలి**
**- వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరుజిల్లా కన్వీనర్**
**మండ్ల దేవన్న నాయుడు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 05 (నిజం చెపుతాం)వాల్మీకిమహర్షిరామాయణాన్ని గ్రంధాన్ని రచించి పరిపూర్ణమైన విలువలను సమాజానికి అందించారు కుటుంబ అన్నదమ్ముల అనుబంధాన్ని వ్యవస్థలను పరిచయం చేసిన ఆదికవి. మహర్షి వాల్మీకి జయంతి ని మంగళవారం ఘనంగా జరుపుకోవాలని వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ రవీంద్ర భారతి మహర్షి వాల్మీకి జయంతి కమిటీ వైస్ చైర్మన్ మండ్ల దేవన్న నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తిలో నిర్వహించిన సమావేశానికి దేవన్న నాయుడు హాజరై మాట్లాడుతూ..మన దేశంలో కొన్ని రాష్ట్రాలు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించాయి. పక్కనున్న ఆంధ్రప్రదేశ్ 2024 లో వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది పండుగగా గుర్తించింది ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం2025 లో వాల్మీకి జయంతి రాష్ట్రంలో సెలవు దినంగా ప్రకటించింది . మన తెలంగాణ రాష్ట్రంలో కూడా వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని దేవన్న నాయుడు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వాల్మీకి బోయలను బీసీ ఏ నుంచి ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలనీ,1956 సంవత్సరానికి ముందు వాల్మీకిలు ఎస్టీల్లో ఉన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏ కుల వృత్తి లేక అన్ని కులాల కంటే చాలా వెనుకబడి ఉన్నారు విద్య. ఆర్థికంగా. సామాజిక పరంగా వాల్మీకి బోయలు వెనుకబడిపోయారనీ దేవన్న నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చి గెలిచాక ఎవరు పట్టించుకోకుండా కాలం వెల్లదీస్తున్నారన్నారు. వాల్మీకి బోయలను కొత్తగా ఎస్టీల్లో జాబితాలో చేర్చాలని అడగడం లేదు అని గతంలో ఎస్టీలుగానే ఉన్నామని గుర్తు చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని న్యాయం చేయాలని ప్రభుత్వాలను మండ్ల దేవన్న నాయుడు కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ప్రదర్శించి వాల్మీకి బోయ కులస్తులకు న్యాయం చేస్తారని మాకు నమ్మకం ఉంది అని దేవన్న నాయుడు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఉచిత భోజనం స్వల్ప విరామం

నవాబ్ పేట అక్టోబర్ 5 (నిజం చెపుతాం) మండల కేంద్రంలో జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం చుట్టుముట్టు గ్రామాల ప్రజల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత భోజనాన్ని స్వీకరించడానికి వచ్చే ప్రతి ఒక్కరికి మరియు శ్రేయోభిలాషులకు మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున అధికారుల సూచన మేరకు జెకె ట్రస్ట్ కార్యక్రమాలన్నీ నిలుపుదల చేయడం జరిగింది ఎలక్షన్ కోడ్ అనంతరం తిరిగి ప్రారంభించడం జరుగుతుంది. అందరూ సహృదయముతో అర్థం చేసుకొనగలరని విజ్ఞప్తి చేయుచున్నాను.




# ఎంసిపిఐ(యు) కార్యకర్త మృతికి నాయకుల సంతాపం

**- ధర్మారపు వెంకన్న మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు**
**- పార్థివదేహం పై పూలమాలవేసి నివాళు లర్పించిన ఎం సిపిఐ (యు) నాయకులు**



నర్సంపేట నియోజకవర్గ ఇంఛార్జి అక్టోబర్ 5(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసు నగర్ కాలనీకి చెందిన ఎంసిపిఐ (యు) క్రియాశీలక కార్యకర్త ధర్మారపు వెంకన్న (55) ఈరోజు అనారోగ్యంతో మృతి చెందాడు .ఈ వార్త తెలిసిన వెంటనే పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నం వెంకన్న ,డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ ,సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ,జిల్లా నాయకులు కేశెట్టి సదానందం , కలకోట్ల యాదగిరి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు .సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు .ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జ్యోతిబసు నగర్ కాలనీ నిర్మాణంలో వెంకన్న పాత్ర కీలకమైందని ,తన కుటుంబం అత్యంత పేదరికంలో ఉన్న నీతి నిజాయితీకి కట్టుబడి పార్టీలో చురుకైన కార్యకర్తగా ,తన వంతు పాత్రను పోషించాడు అన్నారు .ఆయన మరణం పీడిత ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు . నివాళులర్పించిన వారిలో పట్టణ నాయకులు మోటం సురేష్ ,కాలనీవాసులు మేడిద ప్రమీల , యాదగిరి , పుట్టపాక సునీత , కార్తీక్ , రాజు , అచల , రతన్ తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా అండర్ 14 17 రోలర్ స్కేటింగ్ పోటీలు

కాకినాడ, అక్టోబర్ 5 (నిజం ప్రతినిధి): ఉమ్మడి జిల్లా తూర్పుగోదావరి జిల్లా అం.డర్ 14 మరియు అండర్ 17 స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ లో భాగంగా ఆదివారం రోలర్ స్కేటింగ్ రోడ్డు తూరంగి లో ,బాల బాలికల ఎంపికలు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు కె శ్రీనివాసరావు పి సుధారాణి పర్యవేక్షణలో జరిగినవి. ఈ ఎంపికలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు పి శ్రీనివాస్, కార్యదర్శి మాచరిరావు, కోశాధికారి నాగలింగేశ్వరరావు, పీడీలు పట్టాభిరామం, శ్రీహరి రాజు, అప్పారావు, రవి, దుర్గాప్రసాద్, హుస్సేన్ పోటీలు నిర్వహించారు



# బీసీలు రిజర్వేషన్లలో రాణించాలి గురు ప్రసాద్ యాదవ్



అక్టోబర్ 5 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) 1135 ఓటర్లున్నా ఒక్కసారీ రిజర్వేషన్ లేదు కలెక్టర్‌కు ఫిర్యాదుకు సిద్ధమైన బీసీ నాయకులు ముధోల్ తాలూకాలోని హెడ్ బిడ్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియపై బీసీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో బీసీ ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు సర్పంచ్ స్థానానికి ఒక్కసారి కూడా బీసీ రిజర్వేషన్ కేటాయించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హెడ్ బిడ్ గ్రామంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,700 కాగా, అందులో బీసీ ఓటర్లు 1,135 ఉన్నారు. ఎస్సీలు 600, ఓసీలు 590, ఎస్టీలు 365, మైనార్టీలు 60 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో బీసీలు అధికంగా ఉన్నా, ఇప్పటివరకు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ స్థానాన్ని నాలుగుసార్లు ఎస్టీలు, ఒకసారి ఎస్సీలు గెలుచుకున్నారు. మిగిలిన అన్నిసార్లు జనరల్ (ఓసీ) వర్గానికే దక్కింది. బీసీ రిజర్వేషన్ రాకపోవడానికి అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల ప్రమేయమే కారణమని బీసీ నాయకులు ఆరోపిస్తున్నారు. మండలంలోని అధికారులు అధికార పార్టీ నాయకులకు వశమై, బీసీ రిజర్వేషన్‌ను రద్దు చేసి ఓసీగా ప్రకటించారని వారి అనుమానం. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని బీసీ నాయకులు నిర్ణయించారు. ఉద్యమానికి సన్నాహాలు"జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. ఎస్సీ, ఎస్టీలు తక్కువగా ఉన్న గ్రామాలలో బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం, బీసీలు అధికంగా ఉన్న చోట ఇవ్వకపోవడం నాయకుల అసమర్థతకు నిదర్శనం" అని బీసీ నాయకులు అంటున్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ, బీసీలను కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారుజాతీయ బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ముధోల్ తాలూకా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి కె. గురు ప్రసాద్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీలు ఐక్యంగా ఉండి రాబోయే ఎన్నికల్లో బీసీ నాయకత్వం జయకేతనం ఎగురవేయాలని కోరారు.

## స్థానిక ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 05 (నిజం చెపుతాం)స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి కావాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీ .జడ్పిటిసి సర్పంచులుగా. గెలిపించాలని కోరారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు 2 లక్షల రుణమాఫీ రైతు భరోసా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు రేషన్ కార్డులు ఉద్యోగ నియామకాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ ప్రజలకు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు

# మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 05 (నిజం చెపుతాం) ఆదివారం హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యాలయం మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ అధ్యక్షతన జరిగిన పెద్దపెల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ ని మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది.

# చంద్ర గార్డెన్స్ లో అలాయి బలాయి కార్యక్రమం

జడ్చర్ల అక్టోబర్ 5 (నిజం చెపుతాం) దసరా పండుగ తరువాత నిర్వహించబోయే అలాయ్ బలయ్ కార్యక్రమం జడ్చర్లలో బాధిమి శివకుమార్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 6 గంటలకు చంద్రగార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాధిమి శివకుమార్ తెలిపారు పట్టణంలో పుర ప్రముఖులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు





# అశ్లీలతకు తావులేని సినిమా ఇది



రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన చిత్రం 'శశివదనే'. ఏజీ ఫిల్మ్స్ కంపెనీ, ఎస్వీఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోడల సినిమాను నిర్మించారు. సాయిమోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. సినిమా అక్టోబర్ 10న విడుదల కానున్న నేపథ్యంలో మూవీ టీమ్ మీడియా ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా హీరో రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ.. "ఇందులోని ఫాదర్ అండ్ సన్ ఎమోషనల్ సీన్స్ ఇంతవరకు తెలుగులో రాలేదు.అశ్లీలతకు తావు లేకుండా నిజాయితీగా ఓ మంచి సినిమా చేశాం. ఇది ఏ ఒక్కరినీ నిరాశపర్చదు" అన్నారు. హీరోయిన్ కోమలి మాట్లాడుతూ.. "శశివదనే' నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. నేను ఇందులో పోషించిన పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. క్లమాక్స్ చాలా కొత్తగా ఉంటుంది. మా సినిమా కచ్చితంగా అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది" అని చెప్పారు. 'నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన తేజకు, గౌరీకి థాంక్స్' అని డైరెక్టర్ సాయిమోహన్ తెలిపారు.నిర్మాత అహితేజ మాట్లాడుతూ.. "శశివదనే' లాంటి క్లమైక్స్‌ను తెలుగులో ఇంతవరకు చూడలేదు" అన్నారు. 'శశివద నే టీమ్ చాలా కష్టపడి ఈ చిత్రాన్ని నిర్మించింది. అందరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకు రావాలి' అని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీపాల్ అన్నారు. కెమెరామెన్ సాయికుమార్, నటి అంబికా, మిగతా చిత్రబృందం పాల్గొన్నారు.

## ఆ ఇబ్బందులు చెప్తే విడ్డూరంగా ఉంటుంది

బయటి వ్యక్తుల కష్టాల గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు. అదే ఇండస్ట్రీకి చెందినవారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎవరూ పట్టించుకోరు అంటూ నిట్టూర్చింది బాలీవుడ్ భామ జాన్వీకపూర్. ఇటీవల ఇన్‌సైడర్ వర్సెస్ అవుట్‌సైడర్ అనే ప్రోగ్రాంలో పాల్గొన్న జాన్వీ సినీ ఇండస్ట్రీలో నేపోటిజం, బయటి వ్యక్తుల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది."బయటి వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాల్సి వస్తుందనేది వాస్తవమే. అది నేనూ అంగీకరిస్తాను. ఆ సమస్యలు ఇండస్ట్రీలో ఉండే స్టార్ కిడ్స్‌కు అర్థం కావు. అయితే, బయటి నుంచి వచ్చినవారిని ఇండస్ట్రీ వారితో పోల్చడం సరికాదు. బయటి వ్యక్తులు, ఇండస్ట్రీకి చెందినవారిని వేరు చేసి మాట్లాడటం నాకు ఇష్టం ఉండదు. కానీ, చాలా మంది నెపోకిడ్స్ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటారు.

## గానం.. వెన్నెల కిశోర్




విక్రాంత్, చాందినీ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'. మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని సంజీవ్‌రెడ్డి యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాతో స్టార్ కమెడియన్ వెన్నెల కిశోర్ గాయకుడిగా మారారు. ఈ చిత్రంలో ఆయన డాక్టర్‌గా నటిస్తుండ గా ఆ పాత్ర నేపథ్యంలో సాగే పాట పాడారు.'అనుకుందొకటిలే.. అయ్యిందొకటిలే.. అయి పోలేదులే..' అంటూ సాగుతోందీ పాట. సునీల్ కశ్యప్ స్వరపర్చిన ఈ గీతానికి బాలవర్ధన్ సాహిత్యం అందించారు. తరుణ్ భాస్కర్, అభినవ్ గోమ టం, మురళీధర్‌గౌడ్, తాగుబోతు రమేశ్, కిరీటి, అనీల్ గీల, సద్దాం వివిధ పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది.

## భర్త మహాశయులకు విజ్ఞప్తి



రవితేజ ప్రస్తుతం వరుస సినిమాలతో తీరక లేకుండా గడుపుతున్నారు. ఆయన హీరోగా నటించిన 'మాస్ జాతర'. దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో మాస్ మహారాజా సరసన శ్రీలీల రెండోసారి హీరోయిన్‌గా నటిస్తోంది. పక్కా మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందు కు రానుంది. ఈ నేపథ్యంలో దీని తర్వాత రవితేజ నుంచి రాబోయే 76వ సినిమాపై ఆసక్తి నెలకొంది. కిశోర్ తిరుమల తెరకెక్కి స్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. 'ఆర్‌టీ76' అనే మేకింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమా రవితేజ టైపు మాస్ కంటెంట్‌తో కాకుండా కుటుంబ, భావోద్వేగాల నేపథ్యంలో రూపుదిద్దుకుంటోంది. ముఖ్యంగా నేటితరం భర్తలకు కనెక్ట్ అయ్యేలా కథను సిద్ధం చేశారట డైరెక్టర్ కిశోర్. అందుకే మేకర్స్ తొలుత దీనికి 'అనార్కలి' అనే టైటిల్‌ను అనుకున్నారట.తాజాగా ఈ ప్రాజెక్టు టైటిల్ విషయమై ఒక వార్త సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతూ ఆసక్తికరమైన చర్చకు తెర తీసింది. ఈ సినిమాకు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే వినూత్న టైటిల్‌ను ఫిక్స్ చేశారట! సాధారణంగా దేవాలయాల వద్ద మైకుల్లో 'భక్త మహాశయులకు విజ్ఞప్తి' అనే మాట వినవస్తుంటుంది.దాన్ని కొద్దిగా మార్చి ఈ ఫన్నీ టైటిల్‌ను ఖరారు చేసినట్టు తెలుస్తోంది. చాలా క్యాచీగా ఉందంటూ మాస్ మహారాజా ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## ప్రభాస్ సరసన మడోనా



ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఓవైపు 'రాజాసాబ్'ను పూర్తిచేస్తున్న ఆయన మరోవైపు హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ' చేస్తున్నారు. ఈ రెండు సినిమాల తర్వాత సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' షూటింగ్‌లో పాల్గొంటారు. 'యానిమల్' తర్వాత సందీప్ వంగా నుంచి వస్తున్న సినిమా కావడంతో 'స్పిరిట్'పై భారీ అంచనాలున్నాయి.అయితే, ఈ సినిమాలో ప్రభాస్‌కు జోడీగా 'యానిమల్' ఫేమ్ త్రిప్తి డిమ్రీని ఇప్పటికే హీరోయిన్‌గా ఫైనల్ చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా ఉందని తెలుస్తోంది.మలయాళ భామ మడోనా సెబాస్టియన్ ఇందులో భాగం కానుందని టాక్ వినవస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో సినిమాలు చేసిన మడోనా.. పాత్ర నచ్చితే ఎంత చిన్న రోల్ అయినా చేయడానికి వెనుకాడదు. ఇక ప్రభాస్‌తో అవకాశం అంటే ఎందుకు వదులుకుంటుంది? కచ్చితంగా గ్రీన్‌సిగ్నల్ ఇస్తుంది. అధికారికంగా ప్రకటించకున్నా రెబల్ స్టార్ పక్కన మడోనాను ఊహించుకుంటూ డ్రీమ్స్‌లోకి వెళ్లిపోతున్నారు ఫ్యాన్స్.



## హ్యాపీ బర్త్డే..

పూజిత పొన్నాడ.. ప్రస్తుతం తెలుగు, తమిళ చలనచిత్రాల్లో పనిచేస్తోంది. 1989 అక్టోబర్ 5న విశాఖపట్నంలో జన్మించింది. 2015లో తొలిసారి 'ఉప్మా తినేసింది' అనే లఘుచిత్రంలో నటించింది. 2016లో 'ఊపిరి' చిత్రంలో చిన్న పాత్రతో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. 2018లో రామ్‌చరణ్ కథానాయకు డిగా వచ్చిన 'రంగస్థలం' చిత్రంలో ఆది పినిశెట్టి ప్రియురాలి పాత్రలో కనిపించింది.ఇందులో పూజిత నటనపై విమర్శకులు ప్రశంసలు కురిపించారు. 2019లో రాజశేఖర్ 'కల్కి'లో రొమాంటిక్ ఎస్సై పాత్రలో మెప్పించింది. 'హ్యాపీ వెడ్డింగ్', 'రాజు గాడు', 'మిస్ ఇండియా', 'రావణాసుర', 'ఓదెల రైల్వేస్టేషన్'లోనూ వివిధ పాత్రల్లో నటించిన పూజిత.. ఇటీవల పవన్‌కల్యాణ్ హీరోగా రూపొందిన 'హరిహర వీరమల్లు'లోనూ కనిపించింది.